# సేంద్రియ విధానమే మేలు

● వ్యవసాయ అధికారి ఎగడి నాగరాజు



నెక్కొండ : వ్యవసాయంలో విధానం మేలని వ్యవసాయ అధికారులు స్పష్టం చేస్తున్నారు. కొంత కాలంగా సేంద్రియ సాగుపై రైతుల్లో ఆసక్తి పెరుగుతోంది. ప్రస్తుతం యాసంగి చివరి దశకు చేరుకుంది. వేసవి నేపథ్యంలో దుక్కులు దున్నేందుకు రైతులు సిద్ధమవుతున్నారు. సేంద్రియ వ్యవసాయంపై అవగాహన లేకపోవడంతో రసాయన ఎరువుల వినియోగానికే రైతులు మొగ్గు చూపిన విషయం తెలిసిందే. రసాయన ఎరువులతో పంటలు సాగు చేయడంతో పెట్టుబడి పెరగడంతోపాటు రైతులు ఆశించిన స్థాయిలో దిగుబడి రాక నష్టపోతున్న దుస్థితి నెలకొంది. సేంద్రియ వ్యవసాయంతో పంటల పెట్టుబడి తగ్గడంతోపాటు ఆదాయం పెరుగుతుంది. ఈ నేపథ్యంలో వానాకాలం పంటల సాగు దిశగా సేంద్రియ వ్యవసాయ విధానంలో సాగు చేసేలా సిద్ధం చేసేందుకు వ్యవసాయ శాఖ కసరత్తు చేస్తోంది. సేంద్రియ విధానంలో పంటల సాగు వల్ల కలిగే లాభాలను ఏఈఓ నాగరాజు 'సాక్షి'కి వెల్లడించారు.

**సేంద్రియ ఎరువుల తయారీ విధానం**

సేంద్రియ ఎరువులు ప్రకృతి సహజ సిద్ధంగా తయారవుతాయి. ఆకులు, అలుములు, చెత్త, పశువుల పేడ, ఆవు మూత్రంతో కలిపి జీవామృతం తయారు చేసుకోవాలి. దీన్ని పొలంలో చల్లాలి. పిచికారీ కూడా చేయొచ్చు. దశపత్రి, కాషాయ, వివిధ రకాల ఆకులతో కలిపి పురుగులను చంపేందుకు రసాయనిక ద్రావనం తయారు చేసుకోవచ్చు. పంట పొలాల వద్ద అనుకూలమైన ప్రదేశాల్లో రైతులు ఆకులు, ఇతర వ్యర్థపదార్థాలు వేసి దానిపై పశువుల పేడ నిల్వ చేస్తే సేంద్రియ ఎరువు తయారవుతుంది. ప్రభుత్వం సబ్సిడీపై పచ్చిరొట్ట పంటలైన జనుము, జీలుగలు అందిస్తోంది. రైతులు వీటిని వినియోగించడ వల్ల భూసారం పెరుగుతుంది. పశువుల పేడతో జీవన ఎరువులను కలిపి సేంద్రియ ఎరువులను తయారు చేసుకోవచ్చు. పంటల సాగుకు సేందియ ఎరువులు ఉత్తమం. వాటిని ఉపయోగిస్తే పంటల దిగుబడి అధికంగా వస్తుంది. అలాగే పోషకాలు కలిగిన పంట రాబడి అందుతుంది. సేంద్రియ ఎరువుల వాడకంతో పంటలకు చీడపీడల బెడద తగ్గుతుంది. తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు పొందే అవకాశం ఉంది. పెట్టుబడి వ్యయం కూడా తగ్గడంతోపాటు భూమి జవసత్వం పెరుగుతుంది. పర్యావణానికి హాని ఉండదు. సేంద్రియ ఎరువులు ఆరుతడి పంటలకు, కూరగాయలకు చాలా మేలు కలిగిస్తాయి.



సేంద్రియ ఎరువుల తయారీపై అవగాహన కల్పిస్తున్న అధికారులు (ఫైల్)

**రసాయనాలతో నష్టం..**

రసాయన ఎరువుల వాడకంతో భూసారం తగ్గిపోతుంది. సరైన దిగుబడి రాదు. పెట్టుబడి ఖర్చు పెరుగుతుంది. భూసాంద్రత నశిస్తుంది. పురుగు మందుల పిచికారీతో పర్యావరణంలోనూ మార్పులు వస్తాయి. భూసాగం తగ్గి రసాయనాల వినియోగం రోజురోజుకు పెరుగుతుంది. భూసారం తగ్గడం వల్ల పంటలకు రోగ నిరోధక శక్తి తగ్గి చీడపీడల ఉధృతి పెరుగుతుంది.

### అవగాహన కల్పించాలి



సేంద్రియ వ్యవసాయంపై గ్రామాల్లో రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కల్పించాలి. ప్రస్తుతం పంటల సాగులో రసాయనిక ఎరువుల వాడకమే ఎక్కువ. సేంద్రియ ఎరువుల తయారీపైనా రైతులందరినీ చైతన్యవంతం చేయాలి. సేంద్రియ విధానంలో పంటలు సాగు చేస్తే భూసారం కూడా పెరుగుతుంది.

– ఎర్ర రాజు, రైతు, బంజరుపల్లి

### రసాయన ఎరువులతో నష్టం



రసాయనిక ఎరువుల వాడకంతో భూసారం తగ్గుతుంది. పంటలకు చీడ, పీడల బెడద అధికమవుతుంది. గ్రామాల్లో సేంద్రియ ఎరువుల వాడకంపై కార్యక్రమాలు నిర్వహించాలి. అపోహలు తొలగిపోయేలా అధికారులు, శాస్త్రవేత్తలు లాభనష్టాలను వివరించాలి. రైతులు సేంద్రియ ఎరువుల వాడకం దిశగా దృష్టి సారించాలి.

– ఇనుగాల శ్రీనివాసరెడ్డి, రైతు, పనికర

## మహిళా రైతులకు యంత్ర పరికరాలు

సాక్షి నెట్‌వర్క్ : రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకం కింద మహిళా రైతులకు అందించడానికి 14 రకాల వ్యవసాయ పని ముట్లు అందుబాటులో ఉన్నాయని స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ (ఏడీఏ) దామోదర్‌రెడ్డి, నెక్కొండ, వర్ధన్నపేట, నల్లబెల్లి, దుగ్గొండి మండలాల ఏఓలు ఎగడి నాగరాజు, విజయ్‌కుమార్, బన్న రజిత, మాధవి గురువారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులకు 50, జనరల్ కేటగిరీలో 40 శాతం సబ్సిడీపై లక్ష రూపాయల ధర లోపు ఉన్న పనిముట్లను మండల స్థాయి కమిటీ, లక్ష రూపాయలకు పైగా ధర ఉన్న పనిముట్లను జిల్లా స్థాయి కమిటీ ఎంపిక చేయనుందని తెలిపారు. ప్రభుత్వం బ్యాటరీ స్ప్రేయర్లు, పవర్ స్ప్రేయర్లు, రోటవేటర్లు, సీడ్ డ్రిల్స్, ప్లవ్, బ్రష్ కట్టర్, పవర్ వీడర్, ట్రాక్టర్, తదితరాలు అందజేసిందని వివరించారు. వ్యవసాయం చేస్తున్న మహిళా రైతులు మాత్రమే ఈ పథకానికి అర్హులని స్పష్టం చేశారు. ఆసక్తి కలిగిన మహిళా రైతులు పాస్‌పోర్ట్ సైజ్ ఫోటో, ఆధార్‌కార్డు జిరాక్స్, రైతు వాటా డీడీ, పట్టాదారు పాస్‌బుక్కు, తదితర పత్రాలను ఎంఈఓలకు అందించాలని సూచించారు. ఈ అవకాశాన్ని మహిళా రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ హయాంలోనే సుపరిపాలన

● పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి

రాయపర్తి : కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందుతుందని ఆ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి తెలిపారు. ఆ పార్టీ మాజీ పీసీసీ కార్యదర్శి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రానికి చెందిన రజియా బేగం, మహబూబా, నైమా రేష్మా, నూరుణ్ సక్రుణ్, జయబుల్ నసీమా, యాకూబ్ పాషా, చాంద్ పాషా, అబ్దుల్ సర్వర్, తదితరులు గురువారం కాంగ్రెస్‌లో చేరగా వారికి ఝాన్సీరెడ్డి కండువాలు కప్పి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తోందని చెప్పారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో తొర్రూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఈదులకంటి రవీందర్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షుడు మచ్చ రమేశ్, నాయకులు శ్రీనివాస్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



కండువా కప్పుతున్న ఝాన్సీరెడ్డి

## గుడిసెవాసులకు సౌకర్యాలు కల్పించాలి



దీక్షను ఉద్దేశించి మాట్లాడుతున్న రమేశ్

నర్సంపేట : పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌లో గుడిసెలు వేసుకుని జీవిస్తున్న పేదలకు కనీస సౌకర్యాలు కల్పించాలని సీపీఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పంజాల రమేశ్, ఎమ్మార్పీఎస్ జాతీయ ప్రతినిధి జిల్లా అధ్యక్షుడు కల్లెపల్లి ప్రణయ్‌దీప్, డీపీడీపీఎస్ ప్రజా దండోరా వ్యవస్థాపక అధ్యక్షుడు అందె రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పట్టణంలోని పాత తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం మూడో రోజుకు చేరుకోగా డీపీడీపీఎస్ జిల్లా అధ్యక్షుడు జలగం రమేశ్ ఆధ్వర్యంలో ఆర్‌డీఓ ఉమారాణి చిత్రపటంతో గుడిసెవాసులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షను ఉద్దేశించి రమేశ్ మాట్లాడారు. సర్వే నంబర్ 813లోని ప్రభుత్వ భూమిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పేదలు గుడిసెలు వేసుకుని దశాబ్దాలుగా నివాసం ఉంటున్నా తాగునీటి, రోడ్లు, డ్రెయినేజీ, తదితర వసతులు కల్పించకపోవడం సరికాదన్నారు. వెంటనే సదుపాయాలు కల్పించడంతోపాటు గుడిసెవాసులకు పట్టాలిచ్చి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. దీక్షలో నాయకులు మాలతీ లత, రవి, విమల, విజయ, సమ్మక్క, సరోజన, విజయ, సుధారాణి, స్వరూప, నిర్మల, బూపమ్మ, వనజ, రామకృష్ణ, నాగలక్ష్మి, రాజు, రాజమణి, చక్రపాణి, వేణు, సుధాకర్, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## యువజన సంక్షేమానికి ప్రాధాన్యం

● బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి

దుగ్గొండి : రాష్ట్ర ప్రభుత్వం యువజన సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మండలంలోని గిర్నిబావిలో పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రల్ల బాబు అధ్యక్షతన గురువారం నిర్వహించిన సమావేశానికి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సీఎం రేవంత్‌రెడ్డి యువజనుల కోసం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీల నియామకానికి నోటిఫికేషన్లు విడుదల చేయడంతోపాటు నిరుద్యోగ యువతను ఆదుకునేలా 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని అమల్లోకి తెచ్చారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ కార్పొరేషన్ల ద్వారా ప్రభుత్వం రూ.6 వేల కోట్లు కేటాయించిందని తెలిపారు. మండలంలోని నిరుద్యోగ యువత సకాలంలో దరఖాస్తు చేసుకుని లబ్ధి పొందాలని సూచించారు. సమావేశంలో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌లు కిరణ్‌రెడ్డి, నర్సింగరావు, నాయకులు ఇంద్రదేవ్, మట్ట రాజు, ద్యాగం శివాజీ, దంజ్యానాయక్, రామారావు, సాంబయ్య, రవివర్మ, శ్రీనివాసరెడ్డి, రాజేశ్వర్‌రావు, మమత, పైడి భరత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

## మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

● టీఏఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సయ్య

వర్ధన్నపేట : మాదిగ సామాజికవర్గానికి చెందిన నేతలకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలని తెలంగాణ అంబేడ్కర్ సంఘం (టీఏఎస్) రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. పట్టణంలోని అంబేడ్కర్ విజ్ఞాన కేంద్రంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో నాగర్ కర్నూల్, వరంగల్ నియోజకవర్గాల్లో మాదిగ సామాజికవర్గానికి టికెట్ కేటాయించలేదని చెప్పారు. ఎమ్మెల్యే ఎన్నికల్లోనూ మాదిగలకు అవకాశం ఇవ్వలేదన్నారు. త్వరలో మంత్రివర్గ విస్తరణ చేపట్టనున్న క్రమంలో ఇకనైనా మాదిగ సామాజికవర్గానికి చెందిన ఇద్దరికి మంత్రి పదవులు కేటాయించి సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని ఆకాంక్షించారు. సమావేశంలో నాయకులు జన్ను రాములు, ఈరెల్లి శ్రీనివాస్, మరుపట్ల అంజయ్య, తాటికాయల వివేకానంద, జంగిలి భాస్కర్, మరుపట్ల అనిల్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సయ్య

## రోగులకు మెరుగైన వైద్యసేవలే ధ్యేయం

● పీహెచ్‌సీ వైద్యాధికారి జునైద్ ఖాన్

రాయపర్తి : రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించడమే ధ్యేయంగా వైద్యుడు, సిబ్బంది అందుబాటులో ఉంటూ విధులు నిర్వర్తించాలని స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి అబ్దుల్ జునైద్ ఖాన్ కోరారు. పీహెచ్‌సీలో గురువారం విధుల్లో చేరిన సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వైద్యులు, సిబ్బందితో ఆయన మాట్లాడారు. వేసవి నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించడంతోపాటు చిత్తశుద్ధితో విధులు నిర్వర్తించాలని సూచించారు. మెరుగైన సేవలతోనే గుర్తింపు లభిస్తుందని చెప్పారు. తొలుత ఆయన్ను సిబ్బంది శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యుడు అనిల్‌కుమార్, సీహెచ్ఓ జ్ఞానసుందరి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వైద్యాధికారి జునైద్ ఖాన్

## హామీల అమలులో ప్రభుత్వం విఫలం

● బీవీహెచ్‌పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాజేశ్

వర్ధన్నపేట : అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా దివ్యాంగులకు ఇచ్చిన హామీలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని భారత వికలాంగుల హక్కుల పరిరక్షణ సమితి (బీవీహెచ్‌పీఎస్) రాష్ట్ర అధ్యక్షుడు గిద్దె రాజేశ్ అన్నారు. పట్టణంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.6 వేల చొప్పున పింఛన్ అందిస్తామని, బ్యాక్‌లాగ్ పోస్టులు భర్తీ చేస్తామని, తదితర అనేక హామీలు గుప్పించి ఓట్లు దండుకున్నారని తెలిపారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు గడచినా హామీలను అమలు చేయకపోవడం సరికాదన్నారు. ఇకనైనా సీఎం రేవంత్‌రెడ్డి, పార్టీ అధిష్టానం స్పందించి దివ్యాంగులకు ఇచ్చిన హామీలు చేయడంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా దామాషా ప్రకారం రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు కొల్లూరి ఈదయ్య బాబు, ఆకుల గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## సౌకర్యాలను వినియోగించుకోవాలి

ఐనవోలు : పీఎంశ్రీలో భాగంగా ఒంటిమామిడిపల్లి ఉన్నత పాఠశాలకు మండలంలోని గర్మిళ్లపల్లి, ముల్కలగూడెం, పెరుమాండ్లగూడెం యూపీఎస్ విద్యార్థులు పాఠశాలల జంటీకరణ (ట్విన్నింగ్ ఆఫ్ ది స్కూల్స్) కార్యక్రమంలో భాగంగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులు సైన్స్ ల్యాబ్, కంప్యూటర్ ల్యాబ్, గ్రంథాలయం, క్రీడా పరికరాలు తదితరాలను పరిశీలించారు. వాటి ద్వారా తరగతి గదిలో జరుగుతున్న బోధన విధానాలను అడిగి తెలుసుకున్నారు. గురువారం ఒంటిమామిడిపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో జరిగిన కార్యక్రమానికి జిల్లా క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాసు హాజరై మాట్లాడారు. ప్రాథమికోన్నత పాఠశాలల విద్యార్థులు ఇక్కడ పరిశీలించిన అంశాల ద్వారా ఉన్నత పాఠశాలల్లో కల్పించే అనేక సౌకర్యాలను వినియోగించుకోవాలని అన్నారు. భవిష్యత్‌లో ఉన్నత స్థానానికి ఎదగాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఎంఈఓ పులి ఆనందం, హెచ్ఎం సదానందం, ఏఏపీసీ చైర్ పర్సన్ సకినాబి, నవీన్, ఆనందం, ఇబ్రహీం, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్

### సన్మానం



గీసుకొండ : స్థానిక జెడ్పీ హైస్కూల్ గెజిటెడ్ హెడ్ మాస్టర్ మిడివెల్లి పట్టాభిని ఉద్యోగ విరమణ సందర్భంగా డీఈఓ జ్ఞానేశ్వర్, ఉపాధ్యాయులు గురువారం ఘనంగా సన్మానించారు. అనంతరం డీఈఓ జ్ఞానేశ్వర్ మాట్లాడారు. సుమారు 42 ఏళ్లపాటు అంకితభావం, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చారని తెలిపారు. కార్యక్రమంలో జనగామ డీఈఓ రమేశ్, యూటీఎఫ్ రాష్ట్ర నాయకుడు చావ రవి, ఇన్‌చార్జ్ హెచ్ఎం విఠోభా, యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజు, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, ఎంపీడీఓ కృష్ణవేణి, ఎంఈఓ సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

### ఇఫ్తార్ విందు

రాయపర్తి : మండలంలోని వెంకటేశ్వరపల్లిలో ముస్లిం సోదరులకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గురువారం ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో కలిసి ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి ప్రత్యేక ప్రార్థన చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోశ్, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, గజవెల్లి ప్రసాద్, అశ్రఫ్, గబ్బెట యాకయ్య, చందు సతీశ్, యూసుఫ్, ఎల్లయ్య, సామ్రాట్, ఫకీర్ తదితరులు పాల్గొన్నారు.

**జామ మసీదులో..**



సంగెం : మండల కేంద్రంలోని జామ మసీదులో బెల్లంపల్లికి చెందిన ఇంతియాజ్ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయనతోపాటు ముస్లిం సోదరులు ప్రార్థన చేశారు. కార్యక్రమంలో నాయకులు ఖాజా పాషా, అజ్గర్, హైమద్, సోహెల్, వలి, పులి వీరస్వామి, నల్లతీగల రవి, మునుకుంట్ల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

### పరామర్శ

సంగెం : మండలంలోని నార్లవాయి గ్రామానికి చెందిన బీజేపీ జిల్లా కార్యదర్శి మొలుగురి శ్రీనివాస్‌ను అతడి భార్య పుష్ప ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన క్రమంలో మాజీ ఎమ్మెల్యే తక్కళ్లపల్లి రాజేశ్వర్‌రావు, ఆ పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు దొంతి దేవేందర్ రెడ్డి గురువారం పరామర్శించారు. తొలుత మృతురాలి పుష్ప చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు చంద్రమౌళి, నాయకులు రాజమౌళి, శ్రీనివాస్, స్వామి, రవి, కుమారస్వామి, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## 29 నుంచి జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్

ఐనవోలు : ఐనవోలు యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించనున్నట్లు యూత్ ప్రతినిధులు చిరంజీవి, రాజు, జాన్సన్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. క్రికెట్ ఈనెల 29 నుంచి ప్రారంభం కానుందని, పాల్గొనాల్సిన జట్లు రూ.1500 ఎంట్రీ ఫీజు చెల్లించాలని తెలిపారు. దాతలు టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు మొదటి బహుమతి రూ.25,016, ద్వితీయ బహుమతి అద్దంకి ఇంద్రయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు రూ.12016 అందించనున్నట్లు తెలిపారు. అలాగే తృతీయ బహుమతి వడిచర్ల శ్రీను జ్ఞాపకార్థం దత్రాద్రి ఫౌండేషన్ వారు రూ.7,016 అందజేస్తున్నట్లు తెలిపారు. మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్ దాత బొల్లెపల్లి సుధాకర్ జ్ఞాపకార్థం కుమారుడు బొల్లెపల్లి ప్రణయ్ అందిస్తున్నట్లు తెలిపారు. టోర్నమెంట్‌లో పాల్గొనాలనుకునే వారు ఇతర వివరాలకు నిర్వాహకులు చిరంజీవి 9010256736, రాజు 9177792875, జాన్సన్ 9642832305 ఫోన్ నంబర్లను సంప్రందించాలని సూచించారు.

## ప్రజారోగ్య పరిరక్షణలో కార్మికులు కీలకం

● ఎస్సై మహేందర్

నెక్కొండ : ప్రజల ఆరోగ్య పరిరక్షణలో పారిశుద్ధ్య కార్మికులు కీలకమని ఎస్సై మహేందర్ తెలిపారు. స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో జీఎస్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సమకూర్చిన చీరలను పారిశుద్ధ్య కార్మికులకు గురువారం ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. వీధులను శుభ్రంగా ఉంచుతూ రోగాలు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్మికులు విధులు నిర్వర్తించడం గొప్ప విషయమన్నారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళా కార్మికులకు చీరలు అందించడం అభినందనీయమని చెప్పారు. కార్యక్రమంలో ఫౌండేషన్ వ్యవస్థాపకుడు గడ్డం రమేశ్, డిప్యూటీ తహసీల్దార్ రవి, పంచాయతీ కార్యదర్శి సదానందం, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఈదునూరి వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



చీరలు పంపిణీ చేస్తున్న ఎస్సై మహేందర్

## ప్రభుత్వ స్కూళ్లలో అత్యుత్తమ విద్యాబోధన

● బీఆర్ఎస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డి

రాయపర్తి : ప్రభుత్వ స్కూళ్లలో అత్యుత్తమ విద్యాబోధన అందుతోందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు, ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మండలంలోని తిర్మలాయపల్లిలోని ప్రభుత్వ హైస్కూల్‌లో, ఎంపీపీ స్కూల్‌లో విద్యార్థులకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆయన టై, బెల్ట్, షూ, యూనిఫారాలు పంపిణీ చేసి మాట్లాడారు. విద్యార్థి దశలోనే ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని చెప్పారు. ప్రణాళికాయుతంగా చదువుకోవాలని, క్రమశిక్షణ అలవర్చుకోవాలని చెప్పారు. అత్యున్నత విద్యార్హతలు కలిగిన ఉపాధ్యాయులు బోధిస్తారని, ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తోందని తెలిపారు. విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదిగేలా చదువుకోవాలని కోరారు. సమావేశంలో మాజీ ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, ఫౌండేషన్ అధికార ప్రతినిధి లేతాకుల రంగారెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి మధు, పార్టీ మండల అధికార ప్రతినిధి సంతోశ్, మాజీ సర్పంచ్ అనంతప్రసాద్, నాయకులు ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాస్‌రెడ్డి

### కరపత్రాల ఆవిష్కరణ

నర్సంపేట రూరల్ : తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (టీయూసీఐ) అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 5న నిర్వహించనున్న రాష్ట్ర రెండో మహాసభల కరపత్రాలను నర్సంపేట మండలంలోని మహేశ్వరంలో జిల్లా కార్యదర్శి అడ్డూరి రాజు గురువారం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామ పంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న అన్ని సమస్యల పరిష్కారం, హక్కుల సాధనే ధ్యేయంగా యూనియన్ ముందుకు సాగుతోందని తెలిపారు. మహాసభల సందర్భంగా భవిష్యత్ ఉద్యమ కార్యాచరణకు రూపకల్పన జరుగుతుందని చెప్పారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ నాయకులు పంతంగి రాజు, దడిగొప్పుల రవి, రమేశ్, రాజు, అశోక్, శౌరీ, జవహర్‌లాల్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.


## క్లుప్తంగా

### లిఫ్ట్ ఇరిగేషన్‌కు నిధులు మంజూరు చేయాలి



గీసుకొండ : పరకాల నియోజకవర్గ పరిధిలోని కోనాయమాకుల లిఫ్ట్ ఇరిగేషన్ పనుల కోసం పెండింగ్‌లో నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఆయన మాట్లాడారు. 2007లో నాటి సీఎం దివంగత రాజశేఖర్‌రెడ్డి కోనాయమాకుల ఎత్తిపోతల పథకానికి శంకుస్థాపన చేయగా ఇప్పటివరకు 95 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. మేలో ప్రాజెక్టును ప్రారంభించడానికి అవసరమైన నిధులను మంజూరు చేయాలని రాష్ట్ర సాగునీటి, ఆర్థిక శాఖల మంత్రులను కోరారు. విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మాణానికి సైతం వెంటనే నిధులు మంజూరు చేయాలని ఆకాంక్షించారు.

### ఎస్సారెస్పీ కాల్వను రీజనరేషన్ చేయాలి



వర్ధన్నపేట : ఎస్సారెస్పీ కాల్వను రీజనరేషన్ చేయాలని స్థానిక ఎమ్మెల్యే నాగరాజు ప్రభుత్వాన్ని కోరారు. అసెంబ్లీ సమావేశాల్లో గురువారం ఆయన మాట్లాడారు. ఎస్సారెస్పీ డీబీఎం–48 ప్రధానంగా కాకతీయ కెనాల్ ద్వారా వర్ధన్నపేటతోపాటు మహబూబాబాద్, డోర్నకల్ నియోజకవర్గాల పరిధిలోని సుమారు 1.5 లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని తెలిపారు. అంతటి ప్రాధాన్యత కలిగిన క్రమంలో కాల్వను రిజనరేషన్ చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీదే ఉందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్లపాటు కాల్వలో పూడిక కూడా తీయకపోగా కనీసం శుభ్రం చేయలేదని చెప్పారు. ఆ కారణంగా కెనాల్‌లో నీరు విడుదల చేసే సమయాల్లో నీరు పక్కదారి పడుతోందని తెలిపారు. చివరి ఆయకట్టు రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. సమస్య పరిష్కారంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చొరవ చూపాలని కోరారు.

### ఖర్గే, మీనాక్షి నటరాజన్‌ను కలిసిన ఎమ్మెల్యే దొంతి

నర్సంపేట : ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్‌ను ఢిల్లీలో గురువారం నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రివర్గ విస్తరణలో తనకు అవకాశం కల్పించాలని ఎమ్మెల్యే మాధవరెడ్డి కోరారు. కష్టకాలంలో కాంగ్రెస్ పార్టీని కాపాడి, నమ్ముకొని ఉన్న తనకు తప్పకుండా అవకాశం కల్పిస్తామని వారు హామీ ఇచ్చినట్లు ఆయన పేర్కొన్నారు.

### సోమేశ్వరాలయంలో పూజలు, విరాళం



పాలకుర్తి టౌన్ : సోమేశ్వర లక్ష్మీనర్సింహ స్వామి ఆలయంలో గురువారం నర్సంపేట ఎమ్మెల్య దొంతి మాధవరెడ్డి సతీమణి శాలినిరెడ్డి, కుమార్తె అనన్యరెడ్డి.. స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక అభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా శాలినిరెడ్డి స్వామివారికి రూ. 52,232 విరాళం అందజేశారు. ఆలయ అర్చకులు స్వావారి శేషవస్త్రాలతో సన్మానించి ప్రసాదం అందజేశారు. కార్యక్రమంలో ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి అనిల్‌కుమార్, మత్తగజం నాగరాజు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

### సన్నాహక సమావేశం

పర్వతగిరి : ఏప్రిల్ 27న వరంగల్‌లో తలపెట్టిన బీఆర్ఎస్ బహిరంగ సభకు జన సమీకరణ కోసం మండల కేంద్రంలో గురువారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వర్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ మనోజ్ గౌడ్ మాట్లాడారు. సభను విజయవంతం చేయాలని కోరారు. పార్టీ స్థాపించి 25 ఏళ్లు అవుతున్న సందర్భంగా సభ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో నాయకులు లూనావత్ పంతులు, చింతపట్ల సోమేశ్వర్ రావు, చిన్నపాక శ్రీనివాస్, బండి సంతోశ్, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

### మాజీ సర్పంచ్, సీపీఎం నేత మృతి

దుగ్గొండి : మండలంలోని తిమ్మంపేటకు చెందిన మాజీ సర్పంచ్, సీపీఎం నేత గంగాడి చంద్రారెడ్డి(80) అనారోగ్యంతో గురువారం మృతి చెందాడు. ఆయన 1987 నుంచి 1994 వరకు సర్పంచ్‌గా ప్రజలకు ఎనలేని సేవలు అందించారు. గ్రామంలో అనేక అభివృద్ధి పనులు చేపట్టి తనదైన ముద్ర వేసుకున్నాడు. నిస్వార్థ రాజకీయ నాయకుడిగా గుర్తింపు పొందాడు. చంద్రారెడ్డి మృతదేహానికి ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు ఈసంపల్లి బాబు నివాళులర్పించి మృతుడి కుమారుడైన అశోక్‌రెడ్డిని పరామర్శించారు.